# ఏది న్యాయం?

## చెలపాక ప్రకాష్



ఆ రోజు జనవరి ఫస్ట్.

అప్పుడు సమయం ఉదయం 8 గంటలైంది. అది నాలుగు రోడ్ల సెంటర్.

ఓ ప్రక్కగా వున్న నిర్మల హృదయ్‌భవన్ గేటు వద్ద మా మిత్రబృందం నిల్చుని వున్నాము. మరి కొంతమంది మిత్రులు అక్కడకి రావాల్సి వుండటం చేత.

ఇంతకీ మేము అక్కడికి చేరటానికి కారణమేమంటే ఒక మహానుభావుడి పేరు మీద మేమంతా కల్సి ఒక సంఘాన్ని ఏర్పరిచి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు జరుపుతూ వుంటాము. అందులోని భాగంగానే ప్రతి సంవత్సరం జనవరి ఫస్ట్‌న ఆనాధశరణాలయంలో పళ్ళు దుస్తులు పంచటం ఆనవాయితీగా చేస్తూ వస్తున్నాము. ఆ రోజు కూడా అదే విధంగా పంచటానికి అక్కడ మీట్ అయ్యాము. అయితే మిగతా కొందరు మిత్రులు రావాల్సి వుండడం చేత ఆ అనాధశరణాలయం ఆవరణలో వెయిట్ చేస్తున్నాము. మా మిత్రులందరూ కాలక్షేపం కోసం పిచ్చాపాటిగా మాట్లాడు కుంటున్నారు. అనుకోకుండా మా మిత్రులలో ఒక అందంగా వున్న కుర్రాడి మాటలు, చేష్టలు నన్ను ఆకర్షించాయి. అతని పేరు నాగరాజు. మనిషి మనస్తత్వం ఎలా వుంటుందో తెలీదు గాని అతను అందంగా ఎలా వుంటాడో, అతను పలికే మాటలూ అంతే అందంగా వుంటాయి. అతను పలికే ఒక్కొక్క మాటా వెనక్కి తిరిగివున్న నా చెవులకు వినపడుతూనే వున్నాయి.

అంతలో ఒక అందమైన అమ్మాయి ఆ సందుమలుపు తిరిగి మా మిత్రబృందం వున్నవైపు వస్తోంది. ఆమె భుజానికి బ్యాగ్ వేలాడుతూ, ఎత్తయిన హైహీల్స్ టక్‌టక్‌లాడించుకుంటూ చాలా అందంగా, మరింత చురుగ్గా నడుచుకుంటూ వెళుతోంది. బహుశా తను చేసే ఆఫీస్‌కు వెళ్తూ వుండవచ్చు. మా మిత్రబృందం చూపులన్నీ వున్నట్టుండి ఆ

యువతి మీద పడ్డాయి. ఆమె అందాన్ని కళ్ళతోనే తినేస్తున్నట్లున్నాయి వాళ్ళ చూపులు. అయితే ముందుగా నాగరాజు ఊహల్లోంచి తేరుకుని "అబ్బ! ఎంత అందంగా వుందిరా. ఆ వయ్యారమైన ఆ నడక చూడు" అంటూ బైటకనేశాడు. ఆ యువతి క్రీగంట అతన్ని గమనించి మరింత కంగారుగా నడుచుకుంటూ వెళ్ళిపోయింది. అంతవరకు తాము చేసే వృత్తి గురించి మాట్లాడుకుంటున్న మా మిత్రబృందం మాటలు ఆడపిల్లలవైపు మళ్ళాయి. ఉద్యోగం చేసే ప్రతి ఆడపిల్లా తిరుగుబోతని, డబ్బులిస్తే 'దేనికైనా' సిద్ధపడతారని, అందులో బైకున్న అందమైన కుర్రాళ్ళంటే పడిచస్తారని ఇలా పరమ అసభ్యకరంగా ఆడపిల్లల గురించి మాట్లాడుకోవడం మొదలెట్టారు. అంతలో- మరో అమ్మాయి సందు మలుపు తిరిగి మా మిత్రబృందం వైపు వస్తోంది. అప్పటి వరకూ నిశ్శబ్దంగా వున్న నాగరాజు తన మిత్రబృందం మాటలకి రెచ్చిపోయాడు.

"అబ్బ!...ఏం ఒయ్యారపు నడకరా!"

"హబ్బ!...ఏం చీరకట్టురా!...విజయశాంతి కూడా ఇంత అందంగా చీరకట్టదంటే నమ్మ" అని అంటూ ఆ అమ్మాయికి వినపడినట్లు కామెంట్ చేశాడు. ఆ మాటలు ఆ అమ్మాయికి వినపడినట్లున్నాయ్, బెరుకు చూపులు చూస్తూ కంగారుగా అడుగులు వేస్తూ వెళ్ళిపోయింది. అప్పుడప్పుడే ఆ సెంటర్లో జన సంచారం రద్దీ పెరిగింది.

అదే విధంగా మరో నల్లగా వున్న అమ్మాయి వాళ్ళ ముందు నుంచే వెళ్ళటం ప్రారంభించింది. "హబ్బ! కాకి పిల్ల వస్తుందిరోయ్. నలుపైనా అందులోనూ 'కళ' వుందిలే" అంటూ ఆ అమ్మాయి మీద కామెంట్ విసిరాడు నాగరాజు. ఆ మాటలు ఆ అమ్మాయికి వినపడి నవ్వుకుంది. అంతే! ఇక నాగరాజు రెచ్చిపోయాడు "అబ్బ ఏం నవ్వురా. అందమైన ఆ అధరాలపై ఒక కిస్ ఇస్తే ఎంత బాగుండు" అన్నాడు పైకే. ఆ మాటలకు ఆ అమ్మాయి చిరాగ్గా చూస్తూ ముందుకు నడిచివెళ్ళిపోయింది.

అలాగే మరో బొద్దుగా వున్న అమ్మాయి నడిచివెళ్తుంటే "హబ్బ! దీని శరీరం ఏం వుందిరా డన్‌లప్ పరుపులాగ! ఒకసారి ఆ పరుపు మీదెక్కి కుమ్మి పారేయాలనిపిస్తోంది" అన్నాడు నాగరాజు వెకిలిగా. అంతే! అంతవరకూ నాతో పాటే నిశ్శబ్దంగా ఆ తతంగం చూస్తున్న కరాటే మాస్టారు అందుకున్నాడు. నాగరాజు మాటలకి కోపంగా "ఎందుకయ్యా! అలా ఆడపిల్లలని ఏడిపిస్తారు. అంతగా మీ ఒళ్ళు చిమచిమలాడితే డబ్బులు పడేసి దేనిదగ్గరకైనా పొండి. లేదా మిమ్మల్ని ఇష్టపడే అమ్మాయిల దగ్గరకెళ్ళి ఎంజాయ్ చేయండి. అంతేగాని రోడ్డు మీద నడిచే ప్రతి ఆడపిల్ల మానంపై ఇంత నీచంగా మాట్లాడి వాళ్ళ మనస్సులను గాయపరిచే విధంగా ప్రవర్తించటం మంచిది కాదు, పొండి పొండి" అంటూ కసిరాడు. మా కరాటే మాస్టారు అన్న ఆ మాటలు నాకు బాగా నచ్చాయి. మరంతే కదా! ఇద్దరికీ ఇష్టపడితే ఎవరికీ ఏ బాధా వుండదు. అదే రోడ్డు మీద వెళ్ళే ప్రతి ఆడపిల్లనీ ఏడిపిస్తే వాళ్ళ మనస్సు ఎంత గాయపడుతుంది. ఎవరికీ చెప్పుకోలేని అసభ్య మాటలు అవమానంతో మనసులో కుమిలిపోవటం తప్పించి ఏం చేయగలరు? అని మనస్సులోనే బాధగా అనుకుంటూ కరాటే మాస్టారుని మనస్సులోనే అభినందించాను అతని లోని మంచి మనస్తత్వానికి.

## సంస్మరణ

*స్వాతంత్ర్య సమరాన జయభేరి మ్రోగించి*
*శాంతి పోరాటంబు సల్పినావు*
*రవి యస్తమించని రాణి సామ్రాజ్యమున్*
*గడగడలాడించ గలిగినావు*
*'కొల్లాయిగట్టిన పుల్లాయి' వనుకొన్న*
*తెల్లదొరలు మోము తెల్లబోగ*
*భారతీయులనేక బాటన నడిపించి*
*దేశస్వాతంత్ర్యంబు తెచ్చినావు*
*స్వార్థ పరులకు భూతల స్వర్గమైన*
*నేటి భారతంబాయె కన్నీళ్ళమయము!*
*ధర్మ సంస్థాపనార్థమో ధరణి మరల*
*అవతరించుము బాపుజీ! అమరచరిత!*

**- వల్లమేటి సుందరరామయ్య**

* * *

మా కరాటే మాస్టారు నెలవారి చీటీలు నిర్వహిస్తుంటాడు. అందులో నాదొక నెంబరుంది. ఆ రోజు శనివారం. నాదే ఆఖరి నెల చీటి అది. ఆయన ఆ రోజు రాత్రి నన్ను కలిసి 'నాకు రావాల్సిన డబ్బులు సోమవారం తెచ్చిస్తానని చెప్పాడు. దానికి నేను "మీరు నాకు డబ్బులు వారం క్రితమే ఇవ్వాలి లెఖ్క ప్రకారం. ఖచ్చితంగా కట్టే నాలాంటి వారికి ఇంత ఆలస్యం చేస్తే ఎలా?" అని నేను సీరియస్‌గా అడిగాను.


"చూడు రాజేష్! ఇది ఆఖరి చీటి అవటం వలన నాకు ఇవ్వాల్సిన వారందరూ ఆలస్యం చేస్తున్నారు. అందుకే ఇవ్వలేకపోయాను. ఏది ఏమైనా నేను మాటకి నిలబడే మనిషిని. అటువంటిది నీలాంటి ఖచ్చితంగా వుండేవారి వద్ద మాటని నిలబెట్టుకోబోతే ఎలా? నువ్వేం భయపడకు. నేను చచ్చినా సరే నీ డబ్బులిచ్చే చస్తా. సరేనా?" అని అన్నాడు కరాటే మాస్టారు. ఆ మాటకు నాకెంతో ధైర్యం వచ్చింది. ఆ తర్వాత ఆయన్ని అలా గట్టిగా అడిగినందుకు బాధ పడ్డాను కూడా.

* * *

ఆదివారం ఉదయం-

మంచం మీద నుంచి నిద్ర లేవకముందే కరెంట్ షాకులాంటి వార్త.

నాకెవరో ఫోన్ చేసి చెప్పారు కరాటే మాస్టారు చనిపోయారని. అంతే! షాకుతో బిక్కచచ్చిపోయాను. "రాత్రే కదా నాతో మాట్లాడాడు. అటువంటిది చక్కగా వున్న మనిషి ఉదయానికే చనిపోవటమేమిటి? షాకు నుంచి తేరుకోలేకపోయాను. వెంటనే ఆయన భౌతికకాయాన్ని దర్శించేందుకు వాళ్ళ ఇంటికి ప్రయాణమయ్యాను. నాకు నమ్మబుద్ధి కావట్లేదు కరాటే మాస్టారు చనిపోయారంటే. ఎవరో





ఆటపట్టించడానికి అలా చెప్పి వుంటారనుకున్నాను. కాని ఆ రోజు ఏప్రిల్ ఫస్ట్ కూడా కాదు ఏప్రిల్ ఫూల్ చెయ్యటానికి. ఎంతో టెన్షన్‌తో వాళ్ళింటికెళ్ళి చూస్తే ఆయన చనిపోయిన మాట వాస్తవమేనని తేలింది. అక్కడ ఆయన బంధువులందరూ బోరుమని ఏడుస్తున్నారు. వాళ్ళతో పాటు నాకు ఏడుపొస్తోంది. కాని తమాయించుకోగలిగాను. మాస్టారు చనిపోవటానికి కారణం ఏమిటని ప్రక్కనున్న మిత్రుడ్ని అడిగాను. ఆయనది సహజమరణం కాదట. హత్య! అదీ ఆయన తమ్ముడే చేశాడట. ఆరు బైట నులక మంచం మీద నిద్రిస్తున్న మాస్టార్ని వాళ్ళ తమ్ముడు రోకలి బండతో కొట్టి చంపేశాడట. ఇది నాకు మరో షాక్. ఎందుకంటే మాస్టారు తమ్ముడు నాకు బాగా తెల్సు. మేము అతను వృత్తిరీత్యా వుంటుంది ఒకే వీధిలో. ఎత్తుకుతగ్గట్టు లావు గల ఆజానుబాహుడు అతను. పర్సనాల్టీ భయంకరంగా వున్నా ఎవరి వద్దకూ అనవసర గొడవల జోలికి వచ్చేవాడు కాదు. అలాంటి వ్యక్తి మాస్టార్ని చంపడమేమిటి? అతనికి గాని పిచ్చి పట్టలేదు కదా! అని మనస్సులో అనుకున్నాను. అంతలో మరో పిడుగులాంటి వార్త. కరాటే మాస్టార్ని చంపిన అతని తమ్ముడు తనని నానా మాటలతో వేధిస్తారన్న భయంతో స్పీడ్‌గా వస్తున్న లారీ క్రిందపడి చనిపోయాడట. ఏమిటీ విచిత్రం. ఇదంతా నిజమేనా లేక కలా? ఏమీ అర్థం కాని పరిస్థితి. క్షణాలలో షాకు మీద షాకులు. అంతా సినిమా రీలు స్పీడుగా తిరుగుతున్నట్లుగా జరిగిపోతోంది. ఊహించని విధంగా షాకుల మీద షాకులవి. ఏమిటీ వీళ్ళ టైం ఇలా వుంది. ఇప్పుడు వాళ్ళ భార్యలకి ఆధారమేంటి? పిల్లలా, చిన్న పిల్లలాయే! వాళ్ళని చూసే దిక్కెవరు? బాధ పడ్డాను. చాలా బాధ పడ్డాను.మాస్టారు రూపం కళ్ళ ముందు మెదిలేసరికి కళ్ళ వెంట నీరుప్రవహించింది నాకు తెలియకుండానే. ఎంతటి మంచి మనిషి. చీమకుకూడా అపకారం తలపెట్టడే. అటువంటి మంచి మనిషి ఇక మనకు కనిపించడు కదా! అని అనుకునేసరికి మనస్సులోనే తెగ ఏడిచాను.

ఆ రోజు అనాధశరణాలయం దగ్గర ఆయన నాగరాజుతో అన్న మాటలు గుర్తుకొచ్చాయి. ఒకర్ని ఏడిపించే మనస్తత్వం కాదతనిది. మరొకర్ని అనవసరంగా బాధపెట్టే గుణం కాదే. అటువంటి మంచి మనిషి మరణం నేను జీర్ణించుకోలేకపోయాను. అదే సమయంలో నా వెనుక నుంచి ఎవరో అంటున్నారు చీటి పాడిన వారికి ఇవ్వాల్సిన డబ్బులు ఇక రావని, ఇక వాటి మీద ఆశ వదిలేసుకోవాలని. నాకప్పుడు డబ్బు పోతుందనే బాధే లేదు. ఎందుకంటే డబ్బు పోసినా చనిపోయిన మనిషిని మళ్ళీ తిరిగి తీసుకురాలేం. కనుక డబ్బు కంటే మనిషి విలువే ఎక్కువని మనస్సులో సరిపెట్టుకున్నాము. ఆ తర్వాత పోలీసులు వచ్చి మాస్టారి బాడీని పోస్ట్ మార్టంకి తీసుకెళుతుంటే నా కళ్ళలో నీళ్ళు ఆగక ఉబికి ముందుకు తోసుకొచ్చాయి. ఇక మా మంచి మాస్టారుని చూడలేను. అదే బాధ నన్ను మళ్ళీ మళ్ళీ కలిచివేస్తోంది.

"పోయినోళ్ళు అందరూ మంచోళ్ళు ఉన్నోళ్ళు పోయినోళ్ళ తీపి గురుతులు అన్న ఓసినీ కవి రాసిన పాట నాచెవుల్లో మారుమ్రోగినట్లైంది. అవును నిజమే. మంచివాళ్ళందర్నీ భగవంతుడు తొందరగా ఎందుకు తీసుకుపోతాడో అర్థం కాదు. చెడ్డవాళ్ళు, దేశానికి ఎందుకూ ఉపయోగపడని వాళ్ళు చక్కగా హాయిగా వుంటున్నారు. అదే నా బాధంతా. ఈ మాట అనుకుంటుండగానే మాస్టారులో దాగి వున్న దేశభక్తిని, నిజాయితీని బహిర్గతం చేసే ఒక సంఘటన గుర్తుకు వచ్చింది.

నగరంలోనే పేరు మోసిన ఓ రాజకీయనాయకురాలు తన అనుచరులకు కరాటే నేర్పమని కోరింది. దానికాయన సున్నితంగా తిరస్కరించారు. దేశంలోనే ప్రఖ్యాతి పొంది, అధికార పార్టీ నాయకురాలైన ఆమె శాసిస్తే జరగని పనంటూ వుండదు. అటువంటిది ఆమె కోరికను కాదన్న మాస్టారి ఉద్దేశ్యం నాకర్థం కాలేదు. ఆ విషయాన్నే ఆయన్ని అడిగితే అసలు విషయం బైటపడింది. దుష్టులకు, అరాచక శక్తులకు ఇటువంటి ప్రమాదకరమైన విద్యను నేర్పితే, అది దుర్వినియోగం అవటమే కాకుండా ఆ విద్యకు, తద్వారా దేశానికే ద్రోహం చేసినట్లు అవుతుందన్నారు. అవును ఆయన చెప్పింది అక్షరాలా నిజమే. ఆ రాజకీయ నాయకురాలి

---


## పూర్ అంత్ర


*రామ్‌గోపాల్ వర్మ సెక్సీ హీరోయిన్ అంత్రామాలీ 'రోడ్' షూటింగ్ తరువాత కలిసి థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసి, అతనికి మంచి కంపెనీ ఇచ్చినా కూడా ప్రయోజనం లేకపోయింది. రామూ తిరిగి వచ్చి మాజీ ప్రియురాలు ఊర్మిళకు తన తరువాత చిత్రంలో ఛాన్స్ ఇచ్చాడేకానీ, అంత్రామాలీకి ఇవ్వలేదు. పూర్ అంత్రామాలీ!*

---

## భయం

*ఇప్పుడు తమిళంలో హీరోయిన్లు కిరణ్ రాథోడ్‌ను చూసి భయపడుతున్నారు. గుజరాతీకి చెందిన ఈ భామ తెలుగులో రెండు మూడు చిత్రాల్లో నటించినప్పటికీ పేరు రాలేదు. దాంతో చెన్నైకి వెళ్ళి విక్రమ్ సరసన 'జెమిని' చిత్రంలో నటించింది. ఆ చిత్రం సూపర్ హిట్ కావడంతో కిరణ్‌కు విపరీతమైన అవకాశాలు వచ్చిపడ్డాయి. తెలుగులో ఆర్తీ అగర్వాల్ మాదిరిగా తమిళంలో గుజరాతీ అమ్మాయైన కిరణ్ రేటు తగ్గించి నిర్మాతలకు అందుబాటులో ఉంది. దీనితో అక్కడి హీరోయిన్లు కూడా పారితోషికం తగ్గించారు.*





## అవసరం లేదు

ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి పూర్తిగా సెటిల్ అవకముందే సెలీనా జైట్లీ అక్కడి వ్యక్తులతో పూర్తిగా విసిగిపోయింది. సినిమా ఇండస్ట్రీలోని వ్యక్తులు పెద్ద పెద్ద బ్యానర్స్‌లో ఛాన్స్‌లు ఇవ్వడానికి హీరోయిన్లు తమతో గడపాలని కోరుకుంటారు. ఈ సమస్య కొత్త హీరోయిన్లకే కాదు, పెద్ద హీరోయిన్లకు కూడా తప్పడంలేదు. ఇలాంటి పనులు చెయ్యడం నాకు ఇష్టం లేదు. అందుకే ఇండస్ట్రీ వదిలి వెళ్ళిపోవాలనుకున్నాను అంటోంది. *(ఇంతకీ సెలీనా చెప్పేది ఫిరోజ్‌ఖాన్ గురించా?)*

వెనుకున్న సంఘవిద్రోహశక్తులకు ఇటువంటి విలువైన విద్యను నేర్పితే మన వేలితో మన కన్ను పొడుచుకున్నట్టే. మాస్టారు అన్న ఆ మాటలకు ఆయన మీదున్న గౌరవం, భక్తి నాకు రెట్టింపయ్యింది. ఎందుకంటే శాంతిభద్రతలు కాపాడే ఎందరో పోలీసులకు కరాటే నేర్పిన ఆయన తమ అనుచరులకు కరాటే నేర్పమన్న పవరున్న నాయకురాలి మాటలను కాదన్న ఆయన మంచి వ్యక్తిత్వం మనకి ఇట్టే అర్థమవుతుంది.

అటువంటి మంచి వ్యక్తి హత్య కావింపబడటమేమిటీ? ఎవరికీ ఎటువంటి అపకారం తలపెట్టని ఆమంచి మనిషిని అన్నీ తెలిసిన అతని తమ్ముడు చంపడమేమిటి? ఇలా నాలో నేనే ప్రశ్నించుకుంటూ బాధ పడసాగాను.

ఆ తర్వాత రోజు నుంచి వెలుగు చూస్తున్న ఒక్కొక్క నిజం ఒక్కొక్క కొరడా దెబ్బలా నన్ను గాయపరిచేటట్టు చేసింది. ఏది నిజం ఏది అబద్దమో అర్థం కాని విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఎవర్ని నమ్మాలో, ఎవర్ని నమ్మకూడదో గ్రహించలేని పరిస్థితి. అసలు మనిషి మీదే నమ్మకం పోయే విధమైన పరిస్థితి అది. అసలు విషయం తెలిస్తే ఎవరికైనా ఇదే పరిణామం ఎదురవుతుంది. ఎన్నో నీతులు, మంచి మాటలు బోధించే కరాటే మాస్టారు తన తోడబుట్టిన తమ్ముడి భార్యతోనే రాసలీలలు సాగించాడన్న వార్త...నా చెవులనే నేను నమ్మలేని పరిస్థితి దాపురించింది. ఆరోజు వరకు అమ్మలక్కల చెవులు కొరుక్కుంటూ వున్న మాటలు ఆయన చనిపోయిన తర్వాత ఊరు ఊరంతా పాకిపోయింది. అటువంటి నీచమైన ఒక్కో వార్త నా గుండెలను పిడిబాకులతో పొడుస్తున్నట్లు ఊపిరాడకుండా చేస్తోంది.

ఎంతోమంచి వాడనుకున్న కరాటే మాస్టారు, ఒక ఆడపిల్లని రోడ్డు మీద కామెంట్ చేస్తే కసిరిన మాస్టారు, తన తమ్ముడి పెళ్ళాంతోనే రాసలీలలు సాగించాడంటే, ఛా...మనిషి మీద ఛీత్కారం పుట్టుకొస్తోంది. అసలు మాటలకీ, చేతలకీ పొంతనే లేదు. తాను వల్లించిన నీతులు ఇవా? "తనను ఇష్టపడ్డ అమ్మాయితో ఎంజాయ్ చెయ్. అంతేగాని రోడ్డు మీద వెళ్ళే ఆడపిల్లలని అల్లరి చెయ్యకు" అని ఆనాడు ఆయన అన్న మాటలకు అర్థం ఇదా? తమ్ముడి భార్య కూతురితో సమానం అంటారే! అదీ కాక ప్రతి రోజూ ఒకరి ముఖం ఒకరు చూసుకునే కుటుంబ సభ్యుల మధ్య తన స్వంత సోదరుడి భార్యతో రాసలీలలు సాగిస్తే ఎదురయ్యే పరిణామాలు ఎంతటి విపరీతానికి దారి తీస్తుందో అన్న ఆలోచనే లేకుండా, అలా వారిద్దరూ సుఖానికి అలవాటు పడ్డారంటే ఇటువంటి మాట సభ్య సమాజమే సిగ్గుతో తలదించుకునే విషయం.

ఒక వేళ తన మరదలే తనను ఇష్టపడితే, పెద్ద మనస్సుతో ఆమెను మందలించి ఆమెను సక్రమ దారిలో పెట్టాలే గాని, నీతులు బోధించి, ఇటువంటి ఘోరానికి ఒడికట్టకుండా వుంటే బాగుండేది. 'చెప్పేందుకే నీతులున్నాయ్' అన్న నానుడి నిజం చేసినట్లనిపించింది. అందుకేనేమో ఈ రాసలీలల విషయం మాస్టారి తమ్ముడికి తెలిసి కోపం పట్టలేక హత్య చేసి వుంటాడు. అంతేమరి! ఆ పరిస్థితిలో ఎవరైనా తాము ఏం చేస్తున్నామో తెలియకుండా కోపంతో హత్య చేసేందుకు కూడా వుసిగొల్పుతుంది. అందుకు అతను చేసిన పని న్యాయమేననిపించింది. ఎన్నో నీతి మాటలు వల్లించి, ఇటువంటి చెడ్డ పనికి ఒడి కట్టిన కరాటే మాస్టారిపై నాకు ఎక్కడలేని అసహ్యము, కోపమూ వచ్చాయి. మాటకి చేతకి పొంతన లేకుండా ప్రవర్తించే ఇటువంటి వారిపై ఛీత్కారం పుట్టుకొచ్చి ఏది న్యాయమో ఏది అన్యాయమో తెలియని పరిస్థితిలో పడిపోయాను. ఏ ప్రాణికీ లేని వావివరసలున్న ప్రత్యేకత ఒక్క మనిషికే వున్నాయి. అటువంటి వావివరసలు పాటించని మనిషికీ, జంతువుకీ తేడా ఏమిటీ? చురుగ్గా మెదడు ఆలోచించి ఆచరించగల సత్తా వున్న మానవుడు, అన్నీ తెలిసే ఇటువంటి నీచమైన పనులకు ఒడి కట్టడం భావ్యమా, సమాజానికి గాయమా?

రోడ్డుపై వెళుతున్న ఆడపిల్లని ఆటపట్టించటం అన్యాయం అనుకుంటే తాను సోదరుడి భార్యతోనే సరసాలు నెరపటం న్యాయమా? ఏది న్యాయం? ఏది ధర్మం? ఓ మానవుడా...ఆలోచించు...

❀

## ముగిసింది

సోనాలి బింద్రే ఇప్పుడు సౌత్ హీరోయిన్‌గా మారిపోయింది. బాలీవుడ్‌లో ఆమెకు ఒక్క అవకాశం కూడా లభించడం లేదు. చివరికి మాజీప్రియుడు గోల్డీబెహల్ దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో సహితం ఆమెకు రోల్ ఆఫర్ చెయ్యలేదట. దీనికి కారణం ఏమిటని సోనాలిని అడిగితే 'గోల్డీబెహల్‌కు నాకు మధ్య ఇప్పుడు ఎఫైర్ ముగిసిపోయింది. అతనికి ఇంకో స్త్రీతో సంబంధం ఉంది' అంటోంది. అంటే సోనాలి మళ్ళీ ప్రియుడి వేటలో పడిందన్నమాట.

